సాహితీస్రవంతి

విమర్శలకు ప్రమాణాలు

...ర్యనాడు విమర్శలకు (సినిమా విమర్శ...ం పైతం) ప్రమాణాలు లేకపోవటం అంద... తెలిసిన సంగతే. ఈ నాడే అనుకోవ...ం లేదు. మనకు ఏనాడూ ఉత్కృష్టమైన విమర్శలుండినట్లు కనబడదు. ఒకప్పుడు విమ...లంటూ ఒక జాతే ఉండేదికాదు. ఒక కవి...లో కవినీ, ఒక పండితుడు దీంకోసం పండితుణ్ణీ ...రిస్తుంటుకునే వారు. - అంటే పరస్పరపుకునే...డు. నక్రమమో, అక్రమమో, ధర్మమో, ...ర్మమో అవతలివాణ్ణి పడకొట్టి, పరువు...ి, అందరూ హేళనచేసి హీనంగా చూసే...ా చెయ్యటంలో విమర్శకులకు స్వార్థం...కేదే. ఇది రాజసభల్లో పండితులు కుస్తీ...ట్టు పట్టి, కంచుదక్కాలు వగలగొట్టించిన ...ప్రదాయం తాలూకు అవశేషం. ఈ విధ...న విమర్శలతో ఈనాడు పనిలేదు. ఈనాడు ...జసభలూ, రాజాశ్రయాలూ లేవు; విమర్శ...కు రచయిత స్థానం కాణ్యయటానికి ప్రయ...స్తున్నదన్న సమస్యే లేదు.

ఈ ప్రజాయుగంలో, సర్వులకోసం కళలు...న్పత్తి అయి, ప్రజలే కళలను ఆదరించి...పోషించే వాతావరణంలో విమర్శ...ప్పుడు ఒక విశిష్ట సాహిత్య ప్రక్రియ గా...త్యత్య దేశాలలో) రూపొందింది. ఇందుకు...రణం ఉన్నది. పూర్వం కళాపోషణ చేసిన...జులకూ, ధనికులకూ పండితులు "అంగ...కులు"గా ఉండి ఎవరు గొప్ప పండితుడో...మలోనే తేలేటట్టు ఏర్పాటుచేసుకున్నారు. ...రు గొప్ప పండితుడు" అని పండితులు...గ్రహంగా తేల్చిన వాడికి రాజపోషణ లభిం...ది. తుతేల్చటంలో కుతంత్రాలుండేవనటానికి ...తూర్వ ముంటకవి" కథా, ధూర్జటిని తెనాలి...మలింగడు కృష్ణదేవరాయల ఆస్థానం నుంచి...గొట్టిన కథల్లాంటి పుక్కిట పురాణా...న్నాయి.

నేటి కళలను పోషించే జనసామాన్యానికి పెట్టితే నే నాళ్ళార్యపడి ఉండను. (నే నింకా "నవత" చూడలేదు.) తాసీవారు కూడా తమ సూచనలో "నవత" లోని కవిత్వానికి జరిగిన అన్యాయాన్ని బయటపెట్టలేదు. ఆయన మూడు తరాల రచయితలకు నిత్య తుల్యులు. మనస్సు కోమలం. అందుచేత విమర్శకుడి (రారా) ఆగ్రహం రచయితల మీదనేమోనని బాధ పడ్డాడు. "నవత"ను దుయ్యబట్ట దలచుకుంటే రారా గారు అందుచే ఉత్తమరచనలు కొన్ని ఉన్నాయిని బట్టుకోవలసివచ్చేదేమో!

రచయితల నిరుత్సాహం గురించి తాసీవారు ప్రస్తావించారు. నామీద్రకు లోకరన్నట్టు, బహిరంగ విమర్శలో ప్రోత్సాహ నిరుత్సాహాల ప్రసక్తి అనవసరం. అవి వ్యక్తులమధ్య పాగేవి. కీట్స్ ఉపమానంకూడా యిక్కడ సరిపోదు. అభ్యుదయ కవులని చెప్పుకుని రచనలు చేసేవారు అంత "సౌకుమార్యం" అవలంబించరు. పైగా కవిత్వం-కనీసం సాహిత్య రచన - వారి వృత్తికాదు.

అభ్యుదయ విమర్శకుడైనవాడు తనకు అభ్యుదయ వ్యతిరేకమని తోచిన రచనలను తీవ్రంగానే బండించాలి. (అందులో అతని అబిహాలుంటే వాటిని ఇతరులు బండిస్తారు గాక!) అభ్యుదయ కవికి అభ్యుదయ విమర్శకుడు ఏమి ఉపదేశించగలడు? అదేశించే సమస్య మొదలేలేదు.

తాసీవారి వాత్సల్యం కోరని అభ్యుదయ రచయితలెవరూ ఆంధ్రలో లేరని నేను నిస్సంకోచంగా చెప్పగలను. అందుచేత ఆయన ప్రేమ అందరిపైన ఉండవలసిందే. కాని విమర్శ విషయంలో వారి సూచనలను గురించి అభిప్రాయభేదానికి అవకాశం ఉన్నదని నా విశ్వాసం.

అభ్యుదయ రచయితల ఉద్యమం విశాల దృష్టిని అలవర్చుకోవాలి

అభ్యుదయ సాహిత్య మంటే ఏమిటి? ఇది చాలా గడ్డుప్రశ్న. కారణ మేమంటే అభ్యుదయ ఉద్యమ నిర్మాతలు సాహిత్యం ద్వారా సాధించవలసిన ప్రత్యేక ప్రమోజనాలను దృష్టిలో పెట్టుకుని, నిర్దిష్టమైన తీర్మానాల ద్వారా దాని లక్షణాన్ని 1936 లో నిర్వచించటం జరిగింది. ఫ్యూడల్‌భావాలను వ్యతిరేకిస్తూ, దారిద్ర్యం, ఆకలిపై దండెత్తుతూ, వాటికి హేతువులైన సాంఘిక కారణాలను తూర్పారబడుతూ, వర్ణభేదాలను రూపుమాపుతూ, సంఘంలో ఉన్నతిగాని, తన్నతిగాని జన్మవల్లగాని నిరసంపదనుబట్టిగాని, పేర్పడ వన్న 'అభ్యుదయ' భావాన్ని 'ప్రచారం' చేసేందుకే ఈ ఉద్యమం పరిమిత మయింది.

అంతవఱకూ ఉద్యమకర్తలను అభినందించవలసిందే! సిద్ధాంతరీత్యా ఇందులో దోషంలేదు కాని, ఏ ఉద్యమమన్నా ప్రారంభమయాక, అది ఆ ఉద్యమకర్తల నిర్ణయాల సరిహద్దుల్ని దాటి స్వేచ్ఛగా అభివృద్ధిమిస్తుంది. అట్టి అభివృద్ధిగమనం బహుముఖాల జరిగేసరికి, ఏ ముఖం అభ్యుదయమో ఏది అనభ్యుదయమో నిర్ణయించలేని అవ్యవస్థ ఏర్పడక మానదు.

అభ్యుదయ రచయితల సంస్థ 1936 లో చేసిన తీర్మానాన్ని ఆంధ్రదేశంలోని సమస్త కవులూ, రచయితలూ (ఒకరిద్దరుతప్ప) బేధల దరించారన్న సత్యాన్ని ఈ సమయంలో నిస్సంకోచంగా అభినందిస్తాను. అభ్యుదయంకోసం, దుర్భర యథార్థ పరిస్థితుల్ని మార్చటం కోసం దేశంలో సమస్త మేధావి వర్గానికీగల ఉత్సుకతే అందులో ద్యోతకమయింది.

నాటికి ఆంధ్ర దేశంలో నవ్యసాహిత్య పరిషత్తుదే పైచేయి. భాషలో, భావంలో, వ్యంజనా ప్రకారంలో విప్లవాన్ని తెచ్చినవారు నవ్యసాహిత్య పరిషత్తువారు. అప్పటికి నవ్యసాహిత్యంలో శ్రీ శ్రీ, నజాలి, శిష్ట్లాప్రభృతులు సూత్రాధ్యాయాన్ని రచిస్తున్నారు. అందులో శ్రీ శ్రీ భావ విప్లవంతోబాటు, తాత్విక విప్లవాన్ని కూడా సాగించి దర్శనలో నవ్యత్వాన్ని సృష్టించారు. నవ్యసాహిత్య పరిషత్తు పొందిన దిగ్విజయమే అది! కాని శ్రీ శ్రీ వ్యక్తిత్వం ఆ పిలుపు దృక్పథంతో అన్యోన్యాలయమైనందు వలన నవ్యసాహిత్య పరిషత్తులందరికీ దిగ్భ్రమ గొలిపింది. కాని, నవ్యసాహిత్య పరిషత్తు లక్ష్యం నవ్యత్వమే గనుక ఆ నవ్యత్వం ఎందుకో ఉన్న వారు స్వీకరించారు. ఈ పరిషత్తు వహించిన ధైర్యదృష్టి కొందరికి ముఖ్యంగా సనాతన వాదులకి దుర్భరమై తిరిగి 'సాహితీ సమితి' వెలిసింది.

అభ్యుదయ రచయితలసంఘం సంఘ సంస్కరణోద్యమాన్ని లక్ష్యంగా పెట్టుకుని, గురజాడ, వీరేశలింగం, చిలకమర్తి ప్రభృతుల్ని వెలికితెచ్చి పైకెత్తటంతో నవ్యసాహిత్య పరిషత్తువారు నిరుత్సాహ పడ్డారు. అభ్యుదయ సాహిత్యం 'నవనవోన్మేష శాలినీ ప్రజ్ఞా ప్రతిభా' ని విడిచి కేవల "ఉద్బోధక సాహిత్యాన్ని (Didactic writings) సంఘ సంస్కరణ పేర సృష్టించటం వారికి నచ్చబాటు కాలేదు. సాహిత్యాన్ని సమగ్రదృక్పథంతో చూడటమాని ఉద్బోధకత్వానికే అభ్యుదయ రచయితలు విలువనిస్తున్నట్లు నాటికి దుజువయింది. పానుగంటివంటి వారికి అభ్యుదయ రచయితలు విలువనివ్వక పోవటం గమనించ దగ్గది. ప్రతాపరుద్రీయం వంటి గ్రంథరచయితలను అభ్యుదయరచయితలు గుర్తించక పోవటం వంటివి కూడా దోహద మిచ్చాయి.

అభ్యుదయ రచయితల ఉద్యమం వయస్సులో చిన్నది. కొత్తగా వచ్చిన రచయితలు రచనానుభవంలోగాని, జీవితానుభవంలోగాని, సాహిత్యానుభవంలోగాని చిన్నవారు. వయస్సు వల్లకలిగిన ఆవేశం వీరిలో పెద్దది. కనుక సమగ్ర దృక్పథం వీరికి కొంతవడ్డది. అట్టి దృక్పథాన్ని కలిగిందగల శక్తికూడా నవ్యసాహిత్య పరిషత్తు సభ్యులకు సన్నగిల్లింది. ఇంచుమించు నాటినుంచీ ఆ పరిషత్తే పరిస్తుగా నశించింది.

సాంప్రదాయక బలంగల రచయితలు తొలగటంతో, యువకవుల ఆవేశోద్రేకాలు పరవళ్ళుత్రొక్కి క్రొత్త పోకడలు పోయాయి. కమ్యూనిస్టుపార్టీ ప్రభావం అభ్యుదయ రచయితల సంఘంలో ఎక్కువై, సారస్వతేయుత క్కువైనకారణంగా "రాజకీయ ఉద్బోధక" సాహిత్యాన్ని ఉత్పత్తి చేసింది. ముఖ్యంగా కవిత్వానికి ఈ దుస్థలక్షణం ఎట్టింది. కొందరు ప్రతిభావంతులైన కవులు, ప్యుత్పన్నులుగా అవతరించి అభ్యుదయ సాహిత్యానికి నికపోషలలుగా తయారు కాకపోలేదు. కాని, సంఖ్యలో వారు వ్రేళ్ళపై లెక్కించదగ్గవారు మాత్రమే. వీరి వ్యంజనా వైచిత్రి నిరావేశంగా, అలంకార సహితంగా, సాంప్రదాయబద్ధంగా ఉండటం జరిగింది. వీరి సృష్టినే మనం న్యాయంగా చెప్పాలంటే నియోక్లాసిజం (Neo classism(అనాలి. అది గొప్ప విప్లవం. వారి కవిత్వం నినాదాత్మకంగా ఉండదు. విమర్శనాత్మకంగా ఉంటుంది, ఆ తారతమ్యం తెలియని కొందరు 'విమర్శన' మనగా చెడి తిట్టటంగా భావించి అభ్యుదయ కవిత్వం పేర శాపనార్థాల పిరికి ప్రదుర్మనాలు జరిపించారు.

సాహిత్యం, ముఖ్యంగా ఆత్మాశ్రయ కవిత్వం ఆ స్థితికి దిగజారటం నవ్యమార్గి (నియోక్లాసికల్) కవులకు నిరుత్సాహ జనకమైంది.

దీనినిబట్టి సంస్కరణోద్యమ లక్ష్యంతో బయలుదేరిన అభ్యుదయ సాహిత్యోద్యమం కాలక్రమేణా నవ్యమార్గి కవిత్వంగానూ, రాజకీయ ఉద్బోధక కవిత్వంగానూ-రెండు విరుద్ధ శాఖలుగా విడిపోయిందని తేటతెల్లం కాక మానదు. ఇందులో రెండవ శాఖే విశాలాంధ్ర అభ్యుదయ ఎత్రికలు ప్రాచుర్యాన్నిచ్చాయి.

రాజాశ్రితమైన ఒక నాటి కవిత్వ స్రవంతి ప్రవహించి, క్రమశః రాజకీయాశ్రితమవటం గుర్తించదగ్గది. అట్లా వ్రాయటమే మార్క్సిస్టు దృక్పథమనీ, అట్టి వారే అభ్యుదయ రచయితలనీ ఒక "పొరబాటు భావం మాత్రం వ్యాప్తిలో కొచ్చింది." (మహీధర రామమోహనరావు).

నిజంగా అలాంటివారే అభ్యుదయ రచయితలా? సాహిత్యం యెడ మార్క్సిస్టు దృక్పథమేమంటా? ఆ సమస్య అస్మదాదుల్లో రేకెత్తాయి.

తెనుగు రచయితలలో శ్రీ శ్రీ ఒక్కడే అభ్యుదయ ఉద్యమానికి ఆదర్శ మార్క్సిస్టు రచయిత. అతని రచనల్ని చూస్తే మహా ప్రస్థానం వంటి ఉదాత్త తాత్వికార్థాలుగల మహాకావ్యం. ఆ తర్వాత ప్రాసక్రీడలవంటి పోసుకోలు కవిత్వం, పరిహాసాస్త్ర కవిత్వపు వెర్రిపోకడలు మరోకవంకా కనిపించి ఏది మార్క్సిజమో, ఏది కాదో - అర్థంకాకుండా పోయింది.

కవిత్వంలో అతని విషమ పరిణామం మార్క్సిజంనుంచి మరణానికి (సర్రియలిజం వ్యక్తా వ్యక్తావస్థలో ప్రేలాపన,) సర్రియలిస్టుకి బౌతిక ప్రపంచంతో సంబంధం లేదు. అతనికి మనస్సే ఒక ప్రపంచం. అతని ప్రపంచం ఆత్మాశ్రమమైనది. మార్క్సిస్టుకి భౌతికప్రపంచం యావత్తూ లక్ష్యమే. సహజ గమనానికి తానొక ద్రష్ట. నూత్న జగత్తు కతనొక స్రష్ట. మహాప్రస్థానకర్తగా శ్రీ శ్రీ మార్క్సిస్టు మహామనీషి. సర్రియలిస్టుగా శ్రీశ్రీ విధ్వంసక చక్రవర్తి! మాటల గారడీలోనేమి మెంటల్ జిమ్నాస్టిక్స్‌లోనేమి శ్రీశ్రీయే అద్వితీయుడు. శ్రీ శ్రీ మార్క్సిస్టు సాహిత్యానికి ప్రతినిధా? ఆ సాహిత్య స్వరూప స్వభావాలిట్లేనా? అని

శ్రీ రాంషా

పించింది. శ్రీ శ్రీ రాజకీయ ఉద్బోధక కవిత్వం మాత్రం వ్రాయకపోవటం గమనార్హం.

సాహిత్యంమీద మార్క్సు అభిప్రాయాలు చదువుతూంటే ఈ వాక్యాలు బొరికాయి. బాల్జాక్‌నుగురించి మిస్‌హార్కనెస్‌కి మార్క్సు వ్రాసిన ఉత్తరంలోని:

"రచయిత రాజకీయాభిప్రాయాలను సాంఘిక దృక్పథాన్ని ప్రచారంచేసే రోల్డుగోల్డు (PINCH BECK) సోపరిస్టు నవలని వ్రాయలేదని నేను తప్పుపట్టటంలేదు. దానినే మా జర్మన్లు 'ఉద్బోధక సాహిత్యం' (a Tendez Roman) అంటాము. మా అభిప్రాయం అదికాదు. రచయిత అభిప్రాయాలు ఎంత విగూఢంగాఉంటే అరచన అంత కళాత్మకంకా ఉంటుంది. నేను ఆశించే వాస్తవికత, రచయిత అభిప్రాయాలను అధిగమించి ఉట్టిపడాలి"-మార్క్సు.

ఆశ్చర్యపోయాను. ఒక్కవాక్యంలో ఉద్బోధక సాహిత్యాన్నంతనీ ఆయన తుడిచిపారేశారు. ఏది మార్క్సిజ మనుకుని ఉద్బోధ కవిత్వాన్ని అభ్యుదయ కవిత్వంగా స్వీకరించి భరించ లేక కృంగిపోతున్నామో దాని నాయన ఒక్కపెట్టు పెట్టి పడగొట్టారు.

1851 లో ఏంగిల్సు వ్రాస్తూ "ముఖ్యంగా అధమతరగతి రచయితలకు, తమ తెలివి తక్కువను కప్పి పుచ్చుకోవటం కోసం, అందర్నీ ఆకర్షించే రాజకీయ నినాదాల్ని పట్టుకోవటం అలవాటయింది. కవిత్వం, నవలలు, నాటకం, సమీక్షలు-ఏ సాహిత్య ప్రక్రియగానీ "ఉద్బోధకత్వ" మనే జబ్బులోపడి ప్రభుత్వ వ్యతిరేక సోత్సాహపు పిరికి ప్రదర్శనాలు (Exhibitions of an Anti-Governmental) గా యిచు మించు తయారయ్యాయి." అన్నారు.

అభ్యుదయ కవిత్వంగా చెలామణీ అవుతున్న ఉద్బోధక కవిత్వ మంతా యింతేనా?

ఈ లోగా 1957-60 ల్లో అను కుంటాను. సోవియట్ లిటరేచర్‌లో భారతీయ కవిత్వంపై సమీక్షలొచ్చాయి. కృష్ణచందర్ వంటి ప్రముఖ అభ్యుదయ రచయితల రచనల నన్నిటినీ సమీక్షకులు 'రాజకీయ సాహిత్యం' గా పేర్కొన్నారు. ఈ కొత్త మాట సముచితమే అయినప్పటికీ అభ్యుదయ సాహిత్య స్వరూపాన్ని పూర్తిగా హర్షి వేసింది.

సాహిత్యం వేరు; రాజకీయ సాహిత్యం వేరూనా? వేరే అయితే విసలైన సాహిత్య స్వరూపం ఎలాంటిది?

ఇంతవరకూ అభ్యుదయ సాహిత్యం పేర చెలామణీ అవుతున్న ఈ కృతక ఉద్బోధకత్వ ప్రభుత్వ వ్యతిరేకోత్సవం పిరికి ప్రదర్శనాలన్నీ ఏమి కావాలి? వాటికి ఏ చెత్తబుట్టలో ఆవాసాన్ని కల్పించాలి? అన్నదే అస్మదాదులకి సమస్య అయింది.

ప్లాబర్టు అంటాడు, "ఈ సృష్టిలో సర్వే సర్వత్రా ఉంటూనే ఎవరికీ భగవంతుడు కనబడనట్టు, కళ ప్రతిసృష్టి గనుక, రచయిత కూడా అలాగే వుండాలి. ప్రతీ అణువులోనూ, ప్రతీ దృక్పథంలోనూ అతని శక్తి విభిన్న భూతమై నడిపించాలి' అని.

మార్క్సు - ఏంగిల్సుల దృక్పథానికి ఎంత సన్నిహితంగా ఉన్నదో అనిపించింది. గురజాడ పూర్తిగా, అట్టి ఉదాత్తకావ్యానికి ఉదాహరణ. గురజాడ కన్యాశుల్కం అట్టి ఉదాత్తనాటకానికి ఉదాహరణ.

అయితే ఆత్మాశ్రయ కవిత్వం ఉదాత్త కవిత్వం కాదా? ఈ ఆత్మాశ్రయ కవిత్వానికి స్థానం ఎక్కడ?

ఈ ఆత్మాశ్రయ కవిత్వం రెండు రకాలుగా ఉంది: కేవల వ్యక్తిగతమైనది. అంటే Pertaining to an individual అని నాలభిప్రాయం. రెండవది Asa Social Reflxion: కొంపెల్ల జనార్దనరావు పై శ్రీ శ్రీ వ్రాసిన గీతంమొదటిది 'భిక్షువర్షియసి' రెండవది. ఈ రెండవదే ఉదాత్తమయింది.

'భిక్షువర్షియసి' స్థాయిలో అభ్యుదయ కవుల రచనల్లో కొన్ని ఉన్నాయి. మొదటి స్థాయిలో చాలా ఉన్నాయి. ఆలోచిస్తే భావకవుల కవిత్వ ఎద్దుతనే భిన్నవ్యక్తిగతో అభ్యుదయ కవిత్వ మయ్యాయని అనిపించక మానదు. ప్రియురాలి స్థానంలో, కార్మికుడు ప్రతిష్ఠించబడ్డాడు. సంఘంపై భావకవుల కోపం, దోపిడీవ్యవస్థపై అభ్యుదయకవుల కోపంగా మారింది. అంతే తేడా!

దానితో అభ్యుదయకవుల ఈ తరహా ఉద్బోధక కవిత్వమంతా భావకవుల బూర్జువా కవిత్వపు రూపాంతరమేనా? అన్న ప్రశ్న ఉదయిస్తుంది. విచారంతో అవునని అంగీకరించవలసి వస్తుంది.

మరో సత్యాన్నికూడా గమనించాలి. గురజాడ 'పూర్ణిమ' ఆత్మాశ్రిత కవిత్వం కాదు; పరాత్మకకవిత్వం. (Objective Poetry) అభ్యుదయకవులెవరూ పరాత్మకకవిత్వాన్ని సృష్టించక పోవటం గమనించండి. పరాత్మక కవిత్వంలో, ఈ ఆత్మాశ్రిత కవిత్వంలో చెప్పుటికి వచ్చే దుష్టలక్షణాలేవీ రావు. రమణారెడ్డిగారూ, నేనూ కథన కావ్యాల ఆవశ్యకతను గురించి నిర్ణయించిందే యిందువల్లనే, పుష్కిన్ మహాకవిగా వన్నె కెక్కింది యిట్టి కవిత్వంవల్లనే.

జీవితం కలిగించిన వ్యక్తిగతరీ యాక్షనును అణచుకొని సంఘజీవితంలో యిమిడ్చి పాత్రకులు రియాక్టు అయేలా చేసే కళ కథన కావ్యాలలోనే సాధ్యమవుతుంది. గురజాడ చూపించిన ఉత్తమ మార్గాన్ని అభ్యుదయ కవులు గ్రహించలేకపోయారు.

కవులు విఫలమయిన ఈ విషయంలో అభ్యుదయ నవలా రచయితలు, కథకులు విజయాన్ని సాధించారు. ఇదికూడా గమనించ దగ్గది.

"ఈ సమాజంలోని వ్యక్తులకు వ్యక్తిగత అభిప్రాయాలు నానారకాలుగాను ఉంటాయి. ప్రతీ వ్యక్తి గత అభిప్రాయానికీ కొన్ని రకాల జీవిత పరిస్థితులు హేతువులవుతాయి. అట్టి అభిప్రాయాల మధ్య సంఘర్షణ చివరి పరిణామంగానే చరిత్ర ఏర్పడుతోంది. ఈ శక్తులమధ్య పనిచేసే మరికొన్ని సమానాంతర శక్తులు వుంటాయి. వీటన్నిటివలితంగా చరిత్రాత్మక సంఘటన ఏర్పడుతుంది. ఈ సంఘటనాత్మక శక్తి ఎవరికీ బయికం కాదు; ఎవరూ కావాలని కోరి నిర్మించేదికాదు. ఒకరి అభిప్రాయాని కొకరి అభిప్రాయం విరుద్ధం గనుక, ఒకరికొకరు నిరోధక శక్తులౌతారు. వారి సంఘర్షణ పర్యవసానం ఎవరిఅభిప్రాయానికి అనుకూలంగా ఉండదు. కనుక దానినిబట్టి =0 అనుకోకూడదు. అది ఆ స్థితికి చేరటానికి తమకిష్టం లేకుండానే అందరూ సహనంగా కృషిచేశారనుకోవాలి."

ఈ సృష్టి పై చిత్రిని గ్రహించిన రచయిత ప్రగాఢమైన విజ్ఞానంతో, నిరావేశంగా జీవితాన్ని విమర్శించి చూపిస్తాడు. అట్టివాడే అభ్యుదయ రచయిత అని నా అభిప్రాయం.

అయితే సిద్ధాంత సంఘర్షణని వస్తువుగా తీసుకొనకూడదా అని కొందరికి సందేహం కలగవచ్చు.

కూడదు! సమస్త మానవాశ్రితంగానే ఉండాలి. లుబ్ధావధానులు, గిరీశం, మధురవాణి, రామప్పంతులు - సమాజంలోని ఎన్నో వర్గాలకు ప్రతినిధులు వాళ్ళు. వారి అభిప్రాయాలు, కోరికలు, ఉద్రేకాలు దేవతలవి కావు. వారి శరీరానికి, ఆర్థికపరిస్థితులకీ, వ్యక్తిగత పరిస్థితులకీ సంఘపరిస్థితులకీ సంబంధించినవి. వారు సంబంధించిన వర్గాన్నీ, ఆ వర్గ మనస్తత్వాన్నీ, అందలి సంఘర్షణలనీ పైరుధ్యాలనీ వాటి ప్రతిబింబించాడు. వారిలో ద్వంద్వ వ్యక్తిత్వం ఏర్పరుతున్నది. ప్రతివ్యక్తికీ రెండు చరిత్రలున్నాయి. అతను ప్రాతినిధ్యం వహించిన వర్గచరిత్ర, వ్యక్తిగా అతని వ్యక్తిగత చరిత్ర - ఈ రెంటికీ మధ్య తీవ్రమైన సంఘర్షణ ఉంటుంది. ఉన్నా రెండవది మొదటి దానిచే నియమింపబడుతుందిగనుక వాటిలో ఒక ఐక్యత ఉంటుంది. అన్నంతలో సంఘవ్యక్తిత్వం వ్యక్తి వ్యక్తిత్వాన్ని అధిగమిస్తుందని కాదు. కాని, ఈ సాంఘిక పాత్రల్లో ఆకలి, ఆశ, ప్రేమ, అసూయ మున్నగు వ్యక్తిగత గుణగణాలన్నీ జ్వలించి సాంఘిక వాతావరణాన్ని తయారుచేస్తాయి.

ఈ నూతన దృష్టితో అభ్యుదయ సాహిత్యాన్ని పునర్నిర్మించినట్లయితే ప్రపంచంలోని ఏ ఉదాత్త సాహిత్యస్థాయికి అది తీసిపోదు. అప్పుడది అభ్యుదయ సాహిత్యమని చెప్పనవసరం లేదు, సాహిత్యమంటే సరిపోతుంది.

ఏంగిల్సు చెప్పినదానినిబట్టి ఉద్బోధక సాహిత్యం ఉత్తమంకాదనీ, సమాజశక్తుల సంఘర్షణల ఫలితం ఏ ఒక్కరి అభిప్రాయానికి ప్రతిబింబంగాని స్వతంత్ర ఫలమని చెప్పిన దానినిబట్టి ఉద్బోధక సాహిత్యవేత్తల కృషి వల్ల 'అభ్యుదయం' జనించదనీ స్పష్టమవుతున్నది.

ఏది ఏమయినా శ్రీ మహీధర రామమోహనరావుగారు చెప్పినట్లు "పీరంతా మార్క్సిస్టులూ కాదు. పాతకాలపు వ్యవస్థవైపు చూడదమూలేదు. అయితే వీరికి సిద్ధాంతాలు లేవనిగాని, నియతమైన ఆలోచనా ధోరణి లేదనిగానా భావించరాదు."

అయినంతలో యిట్టి వారి రచనలన్నీ అభ్యుదయ రచనలేనా అన్నదే నా సందేహం. అభ్యుదయ రచయితల సంఘ ఆశయాలకు (1936 నాటి) మాత్రమే పరిమితమై చూసినట్లయితే ఈ అసంఖ్యాక రచయితలలో' ఏ ఒక్కరూ అభ్యుదయ రచనలు చేస్తున్న వారిలిస్టులోకిరారు."

అయితే ఇంతకీ అభ్యుదయ రచన అంటే ఏమిటి?

మార్క్సిస్టు-ఏంగిల్సుల దృష్టిలోత్యా' పురోగామి, తిరోగామి స్వభావాలం"టూ ఉత్తమ రచనలకుంటాయా? రచయితల భావాలకు వారి రచనలలో ప్రవేశం ఉంటుందా? ఉండాలా?

సాహిత్యానికి లౌకికమైన ప్రమోజనం ఉండాలా? ఉంటే 'కన్యాశుల్కా'నికి ఏవిధమైన ఉదాహరణ.

అయితే ఆత్మాశ్రయ కవిత్వం ఉదాత్త కవిత్వం కాదా? ఈ ఆత్మాశ్రయ కవిత్వానికి స్థానం ఎక్కడ?

ఈ ఆత్మాశ్రయ కవిత్వం రెండు రకాలుగా ఉంది: కేవల వ్యక్తిగతమైనది. అంటే Pertaining to an individual అని నాలభిప్రాయం. రెండవది Asa Social Reflxion: కొంపెల్ల జనార్దనరావు పై శ్రీ శ్రీ వ్రాసిన గీతంమొదటిది 'భిక్షువర్షియసి' రెండవది. ఈ రెండవదే ఉదాత్తమయింది.

'భిక్షువర్షియసి' స్థాయిలో అభ్యుదయ కవుల రచనల్లో కొన్ని ఉన్నాయి. మొదటి స్థాయిలో చాలా ఉన్నాయి. ఆలోచిస్తే భావకవుల కవిత్వ ఎద్దుతనే భిన్నవ్యక్తిగతో అభ్యుదయ కవిత్వ మయ్యాయని అనిపించక మానదు. ప్రియురాలి స్థానంలో, కార్మికుడు ప్రతిష్ఠించబడ్డాడు. సంఘంపై భావకవుల కోపం, దోపిడీవ్యవస్థపై అభ్యుదయకవుల కోపంగా మారింది. అంతే తేడా!

దానితో అభ్యుదయకవుల ఈ తరహా ఉద్బోధక కవిత్వమంతా భావకవుల బూర్జువా కవిత్వపు రూపాంతరమేనా? అన్న ప్రశ్న ఉదయిస్తుంది. విచారంతో అవునని అంగీకరించవలసి వస్తుంది.

మరో సత్యాన్నికూడా గమనించాలి. గురజాడ 'పూర్ణిమ' ఆత్మాశ్రిత కవిత్వం కాదు; పరాత్మకకవిత్వం. (Objective Poetry) అభ్యుదయకవులెవరూ పరాత్మకకవిత్వాన్ని సృష్టించక పోవటం గమనించండి. పరాత్మక కవిత్వంలో, ఈ ఆత్మాశ్రిత కవిత్వంలో చెప్పుటికి వచ్చే దుష్టలక్షణాలేవీ రావు. రమణారెడ్డిగారూ, నేనూ కథన కావ్యాల ఆవశ్యకతను గురించి నిర్ణయించిందే యిందువల్లనే, పుష్కిన్ మహాకవిగా వన్నె కెక్కింది యిట్టి కవిత్వంవల్లనే.

జీవితం కలిగించిన వ్యక్తిగతరీ యాక్షనును అణచుకొని సంఘజీవితంలో యిమిడ్చి పాత్రకులు రియాక్టు అయేలా చేసే కళ కథన కావ్యాలలోనే సాధ్యమవుతుంది. గురజాడ చూపించిన ఉత్తమ మార్గాన్ని అభ్యుదయ కవులు గ్రహించలేకపోయారు.

కవులు విఫలమయిన ఈ విషయంలో అభ్యుదయ నవలా రచయితలు, కథకులు విజయాన్ని సాధించారు. ఇదికూడా గమనించ దగ్గది.

"ఈ సమాజంలోని వ్యక్తులకు వ్యక్తిగత అభిప్రాయాలు నానారకాలుగాను ఉంటాయి. ప్రతీ వ్యక్తి గత అభిప్రాయానికీ కొన్ని రకాల జీవిత పరిస్థితులు హేతువులవుతాయి. అట్టి అభిప్రాయాల మధ్య సంఘర్షణ చివరి పరిణామంగానే చరిత్ర ఏర్పడుతోంది. ఈ శక్తులమధ్య పనిచేసే మరికొన్ని సమానాంతర శక్తులు వుంటాయి. వీటన్నిటివలితంగా చరిత్రాత్మక సంఘటన ఏర్పడుతుంది. ఈ సంఘటనాత్మక శక్తి ఎవరికీ బయికం కాదు; ఎవరూ కావాలని కోరి నిర్మించేదికాదు. ఒకరి అభిప్రాయాని కొకరి అభిప్రాయం విరుద్ధం గనుక, ఒకరికొకరు నిరోధక శక్తులౌతారు. వారి సంఘర్షణ పర్యవసానం ఎవరిఅభిప్రాయానికి అనుకూలంగా ఉండదు. కనుక దానినిబట్టి =0 అనుకోకూడదు. అది ఆ స్థితికి చేరటానికి తమకిష్టం లేకుండానే అందరూ సహనంగా కృషిచేశారనుకోవాలి."

ఈ సృష్టి పై చిత్రిని గ్రహించిన రచయిత ప్రగాఢమైన విజ్ఞానంతో, నిరావేశంగా జీవితాన్ని విమర్శించి చూపిస్తాడు. అట్టివాడే అభ్యుదయ రచయిత అని నా అభిప్రాయం.

అయితే సిద్ధాంత సంఘర్షణని వస్తువుగా తీసుకొనకూడదా అని కొందరికి సందేహం కలగవచ్చు.

కూడదు! సమస్త మానవాశ్రితంగానే ఉండాలి. లుబ్ధావధానులు, గిరీశం, మధురవాణి, రామప్పంతులు - సమాజంలోని ఎన్నో వర్గాలకు ప్రతినిధులు వాళ్ళు. వారి అభిప్రాయాలు, కోరికలు, ఉద్రేకాలు దేవతలవి కావు. వారి శరీరానికి, ఆర్థికపరిస్థితులకీ, వ్యక్తిగత పరిస్థితులకీ సంఘపరిస్థితులకీ సంబంధించినవి. వారు సంబంధించిన వర్గాన్నీ, ఆ వర్గ మనస్తత్వాన్నీ, అందలి సంఘర్షణలనీ పైరుధ్యాలనీ వాటి ప్రతిబింబించాడు. వారిలో ద్వంద్వ వ్యక్తిత్వం ఏర్పరుతున్నది. ప్రతివ్యక్తికీ రెండు చరిత్రలున్నాయి. అతను ప్రాతినిధ్యం వహించిన వర్గచరిత్ర, వ్యక్తిగా అతని వ్యక్తిగత చరిత్ర - ఈ రెంటికీ మధ్య తీవ్రమైన సంఘర్షణ ఉంటుంది. ఉన్నా రెండవది మొదటి దానిచే నియమింపబడుతుందిగనుక వాటిలో ఒక ఐక్యత ఉంటుంది. అన్నంతలో సంఘవ్యక్తిత్వం వ్యక్తి వ్యక్తిత్వాన్ని అధిగమిస్తుందని కాదు. కాని, ఈ సాంఘిక పాత్రల్లో ఆకలి, ఆశ, ప్రేమ, అసూయ మున్నగు వ్యక్తిగత గుణగణాలన్నీ జ్వలించి సాంఘిక వాతావరణాన్ని తయారుచేస్తాయి.

ఈ నూతన దృష్టితో అభ్యుదయ సాహిత్యాన్ని పునర్నిర్మించినట్లయితే ప్రపంచంలోని ఏ ఉదాత్త సాహిత్యస్థాయికి అది తీసిపోదు. అప్పుడది అభ్యుదయ సాహిత్యమని చెప్పనవసరం లేదు, సాహిత్యమంటే సరిపోతుంది.

ఏంగిల్సు చెప్పినదానినిబట్టి ఉద్బోధక సాహిత్యం ఉత్తమంకాదనీ, సమాజశక్తుల సంఘర్షణల ఫలితం ఏ ఒక్కరి అభిప్రాయానికి ప్రతిబింబంగాని స్వతంత్ర ఫలమని చెప్పిన దానినిబట్టి ఉద్బోధక సాహిత్యవేత్తల కృషి వల్ల 'అభ్యుదయం' జనించదనీ స్పష్టమవుతున్నది.

ఏది ఏమయినా శ్రీ మహీధర రామమోహనరావుగారు చెప్పినట్లు "పీరంతా మార్క్సిస్టులూ కాదు. పాతకాలపు వ్యవస్థవైపు చూడదమూలేదు. అయితే వీరికి సిద్ధాంతాలు లేవనిగాని, నియతమైన ఆలోచనా ధోరణి లేదనిగానా భావించరాదు."

అయినంతలో యిట్టి వారి రచనలన్నీ అభ్యుదయ రచనలేనా అన్నదే నా సందేహం. అభ్యుదయ రచయితల సంఘ ఆశయాలకు (1936 నాటి) మాత్రమే పరిమితమై చూసినట్లయితే ఈ అసంఖ్యాక రచయితలలో' ఏ ఒక్కరూ అభ్యుదయ రచనలు చేస్తున్న వారిలిస్టులోకిరారు."

అయితే ఇంతకీ అభ్యుదయ రచన అంటే ఏమిటి?

మార్క్సిస్టు-ఏంగిల్సుల దృష్టిలోత్యా' పురోగామి, తిరోగామి స్వభావాలం"టూ ఉత్తమ రచనలకు